

భవ్య హనుమాన్ శోభాయాత్రలో పాల్గొనాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు ఆహ్వానం

విశ్వంభర, ఎల్బీనగర్ : ఏప్రిల్ 2న హనుమాన్ జయంతి సందర్భంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ శోభాయాత్ర నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు ఆహ్వాన పత్రాన్ని సుధీర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గురువారం సాయంత్రం 4:00 గంటలకు బి.ఎన్.రెడ్డి.నగర్ చౌరస్తా నుండి సాహెబ్ నగర్ త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయం వరకు శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తి, శక్తి, ఐక్యతకు ప్రతీకగా నిర్వహించే ఈ భవ్య హనుమాన్ శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ,మాజీ కార్పొరేటర్లు,పలు డివిజన్ల అధ్యక్షులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వానం

విశ్వంభర, మీర్‌పేట్ : ఏప్రిల్ 2న హనుమాన్ జయంతి సందర్భంగా (మీర్పేట్ గ్రామం) 59వ డివిజన్ కు చెందిన యువ నాయకులు పల్లె అక్షయ్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ శోభాయాత్ర నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి , మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు, బిఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్. పి. సబితా ఇంద్రా రెడ్డి కి ప్రత్యేక ఆహ్వానాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం జిల్లెలగూడ భారీ యువకుల సమూహమున నడుమ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మీర్పేట్ సర్కిల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి , సీనియర్ నాయకులు అర్కల భూపాల్ రెడ్డి , సునీత బాలరాజు , పల్లె జంగయ్య, దీప్లాల్ చౌహాన్ , పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,అనిల్ కుమార్ యాదవ్ , అవినాష్, నాయకులు భారీ ఎత్తున యువకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఎంతో మేలు

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

విశ్వంభర, మీర్‌పేట్ : ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఎంతో మేలు అని మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లెలగూడలోని క్యాంప్ క్యారాలయంలో లబ్ధిదారు శారదకు మంజూరైన రూ.40,000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ అర్కల భూపాల్ రెడ్డి,పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు సునీత బాల్ రాజ్ పాల్గొన్నారు.

గుర్రపు డెక్క తొలగించాలని వినతి

విశ్వంభర, ఎల్బీనగర్ : సరూర్ నగర్ చెరువులో గుర్రపు డెక్క బాగా పేరుకుపోవడంతో దోమల బెడద ఎక్కువైందని, వెంటనే గుర్రపు నొక్కిన తొలగించాలని కోరుతూ సరూర్నగర్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ కు గడ్డి అన్నారం డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎం సునీల్ బాబు మంగళవారము వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ బాబు మాట్లాడుతూ.. గడ్డిఅన్నారం డివిజన్ ప్రజలు దోమల బెడదతో చాలా ఇబ్బందులు గురవుతున్నారు అని గుర్రపుడెక్కను రెండుమూడు వెహికల్స్ ను ఏర్పాటుచేసి అతి త్వరగా గుర్రపు డెక్కను తొలగించాలని కోరారు. సానుకూలంగా స్పందించి ఇప్పుడు రెండు వెహికల్స్ నడుస్తున్నాయి అని ఇంకొక వెహికల్ కూడా తెప్పించేసి అతి త్వరలో తొలగించి దోమల బెడద నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలని భావనతో ప్రభుత్వం పనిచేస్తుందని వారు తెలపడం జరిగినది తెలిపారు.

Documents Missing

I, PALLY PRANEETHA, C/o. K SUVARNA BABU, aged about 36 years, Flat No:503, Raipets SMR Vinay Signature Apartment, Beside Mettuguda Metro Station, Secunderabad500017, Have Lost My Original Sale Deed Documents bearing Doct Nos: 0102/2007, 0101/2002 & 5A/1993.
While Traveling From Kothapet Omni Hospital to Nagole on 2703 2026 By Bus. If Anyone Found Please Contact:7659049502

ధృవీకరణ పత్రాలు పోయినవి

నేను, పల్లి ప్రణీత, c/o కె. సువర్ణ బాబు , వయస్సు సుమారు 36 సంవత్సరాలు, ఫ్లాట్ నం: 503, రాయిపేట్స్ ఎస్ఎంఆర్ వినయ్ సిగ్నేచర్ అపార్ట్‌మెంట్, మెట్టుగూడ మెట్రో స్టేషన్ పక్కన, సికింద్రాబాద్-500017 నివాసి. నా అసలు సేల్ డీడ్ పత్రాలు (డాక్యుమెంట్ నంబర్లు: 0102/2007, 0101/2002 & 5A/1993) నేను కోల్పోయాను. 27-03-2026 తేదీన కొత్తపేట్ ఓమ్ని హాస్పిటల్ నుండి నాగోల్‌కు బస్సులో ప్రయాణించే సమయంలో ఈ పత్రాలు పోయాయి. ఎవరికైనా దొరికితే దయచేసి ఈ నంబర్‌కు సంప్రదించండి: 7659049502.

తెలంగాణ జాగృతిలో పలువురు చేరికలు..

విశ్వంభర, గంభీరావుపేట: రాజన్న సిరిసిల్ల జిల్లా లోని పలు మండలాల నుండి వివిధ పార్టీలకు చెందిన పలువురు తెలంగాణ జాగృతిలో మంగళవారం చేరారు. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కూర సురేష్, బొమ్మవరం రంగారావు, ఎర్ర నరసయ్య, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బాయికాడి ఆంజనేయులు, కోనరావుపేట మండలానికి చెందిన కులేరు వినయ్, ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామానికి చెందిన అంకని ప్రభుదాస్, మోహినికుంట గ్రామానికి చెందిన ఎడ్ల రమేష్, సిరిసిల్ల పట్టణంలోని బి వై నగర్‌కు చెందిన గుంటుక సంపత్, వేములవాడ పట్టణ కేంద్రానికి చెందిన తోట కనకయ్యతో పాటు 50 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు చేరారు. అలాగే తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ దండెం ఆనంద్ పిలుపు మేరకు తెలంగాణ జాగృతి రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు

వరద సతీష్ కుమార్, కదిరే భాస్కర్ గౌడ్, పూసల వినయ్, ఆధ్వర్యంలో హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా కండువా కప్పి తెలంగాణ జాగృతి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్రం మున్నూరుకాపు ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూర సురేష్ మాట్లాడుతూ.. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క తెలంగాణ రాష్ట్ర సమస్యలపై చేస్తున్నటువంటి పోరాటం సామాజిక తెలంగాణ ధ్యేయంగా రాష్ట్ర సమస్యలపై అనేక పోరాట కార్యక్రమాలకు ఆకర్షితులై ఏప్రిల్ 25 నాడు కొత్త పార్టీ పెడుతున్న సందర్భంగా రాజన్న సిరిసిల్లలోని చాలామంది యువతీ యువకులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు జాగృతిలో రాబోయే రోజుల్లో చేరడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పరిపాలన మీద విరక్తి చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎన్నుకుంటే రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాధరణ కోల్పోయిన సందర్భంగా రాష్ట్రంలోని యువతీ యువకులు గ్రామీణ పట్టణ ప్రాంత ప్రజలు జాగృతి కవిత వైపు చూస్తూ కొత్త నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. కవిత చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై చాలామంది యువతీ యువకులు రాబోయే రోజుల్లో తెలంగాణ జాగృతిలో చేరుతారని తెలియజేశారు.

శీతల మాత ఆలయంలో తొక్కిసలాట

- 8 మంది మహిళలు మృతి
- ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం

విశ్వం భర, నేషనల్ బ్యూరో : బిహార్‌లోని నలందలో ఘోర విషాదం జరి గింది. శీతలామా త ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 8 మంది మహిళలు మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మంగళవారం జరిగిన ఈ ఘటనలో భారీగా భక్తులు ఒక్కసారిగా గుమిగూడటంతో తీవ్ర రద్దీ ఏర్పడి, ఆందోళనలో ఒకరిపై ఒకరు పడిపోవడంతో ప్రమాదం సంభవించినట్లుగా తెలుస్తోంది. నలంద జిల్లాలోని మాఘ్రూ గ్రామంలోని శీతలామాత ఆలయానికి ప్రతి మంగళవారం భక్తులు వస్తుంటారు. అయితే ఈసారి మహావీర జయంతి, చైత్ర మాసం చివరి మంగళవారం కావడంతో ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. ఉదయం 9 గంటల నుంచి భక్తుల రాక పెరుగుతూ వచ్చింది. ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో ఒక్కసారిగా రద్దీ పెరగడంతో భక్తులు ఒకరిపై ఒకరు పడిపోవడంతో తొక్కిసలాట జరిగింది. ఘటన సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, స్థానిక గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ కూడా సంతాపం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.6లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. మరోవైపు ఈ ప్రమాదంపై ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ, ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని చెప్పారు. గాయపడిన వారికి సరైన చికిత్స కోసం ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ ఘటనపై బిహార్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని అధికారులను ఆదేశించడంతో పాటు, ఆలయంలో సాధారణ పరిస్థితులు త్వరగా పునరుద్ధరించాలని సూచించింది. ఘటన తీవ్రత దృష్ట్యా ఆలయం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు. బ్యారికేడ్లు, తగినంత పోలీసు బందోబస్తు లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. క్యూ లైన్ ఉన్నప్పటికీ భక్తులు క్రమశిక్షణ పాటించకపోవడం, నియంత్రణ లోపించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని కొందరు తెలిపారు. ఆలయం వద్ద 25,000 మందికి పైగా జనసమూహం గుమిగూడినట్లు స్థానికులు చెబుతున్నారు. ఒక వ్యక్తి అకస్మాత్తుగా తన కుటుంబం కోసం కేకలు వేయడంతో అక్కడ గందరగోళం నెలకొని తొక్కిసలాట జరిగిందని అంటున్నారు.

వీఆర్ఏలకు న్యాయం ఎప్పుడూ? ప్రభుత్వ హామీలు కేవలం మాటలేనా : గుజ్జ సత్యం

జాతీయ బీసీ సంక్షేమ సంఘం మద్దతుతో ఢిల్లీలో జంతర్ మంతర్ వేదికగా ధర్నా

విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నంబర్ 81, 85ల అమలులో కొనసాగుతున్న ఆలస్యం వల్ల వేలాది వీఆర్ఏల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం విమర్శించారు. మిగిలిన 3797 మంది వీఆర్ఏలకు వెంటనే నియామక ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ వేదికగా నిర్వహించిన ధర్నాకు ఆయన మద్దతు తెలుపుతూ మాట్లాడారు.వీఆర్ఏ వ్యవస్థ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇంకా పూర్తిగా అమలు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జీఓ 81, 85ల ద్వారా ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రకటించినప్పటికీ, ప్రాక్టికల్ స్థాయిలో అమలు నత్తనడకన సాగుతోందని పేర్కొన్నారు. దీని కారణంగా వేలాది కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో వీఆర్ఏల సమస్య రాజకీయ, పరిపాలనా స్థాయిల్లో చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో,

కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరమని గుజ్జ సత్యం అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వీఆర్ఏలు అధికంగా ఉండటం వల్ల ఈ సమస్య సామాజిక న్యాయం కోణంలో కూడా ప్రాముఖ్యత సంతరించుకుందని తెలిపారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తా

- ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తాను ముందుండి పోరాటం చేస్తానని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు, తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి తెలిపారు. ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులుగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మొగుళ్ళ రాజిరెడ్డి ను, తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టీ.పి రాఘవేంద్ర రాజ్ ను ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హైదరాబాద్, జలమండలి కేంద్ర కార్యాలయంలో మంగళవారం జల మండలి ఉద్యోగులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి తనపై నమ్మకంతో రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులుగా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంతోపాటు, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు తిరిగి ఐ.ఎన్.టి.యు.సి బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణే తన ప్రధాన ధ్యేయమని, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై గళమెత్తి, న్యాయం జరిగే వరకు తన పోరాటం ఆగదని ప్రకటించారు. జలమండలి ఉద్యోగుల జనరల్ ట్రాన్స్‌ఫర్ విషయంలో, ఓటీ కాంపోజిషన్, ఉద్యోగుల ప్రమోషన్ అంశాల్లో తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ కీలక పాత్ర పోషించి, కార్మికుల ప్రయోజనాలను కాపాడిందని గుర్తు చేసారు. త్వరలో అన్ని డివిజన్ ల పర్యటన చేపట్టి, ప్రతి డివిజన్‌లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తా

నని మొగుళ్ళ రాజిరెడ్డి తెలిపారు. తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అసోసియేట్ ప్రెసిడెంట్ సి.సతీష్‌కుమార్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ, కార్మికుల అండదండలుగా నిలిచి వారి ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా మొగుళ్ళ రాజిరెడ్డి గారు మరింత సమర్థవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. యూనియన్ బలాన్ని పెంపొందించడంలో, కార్మికుల హక్కుల సాధనలో నాయకత్వం కీలకమని, ఆ దిశగా ఆయన మార్గదర్శకత్వం మరింత బలపడాలని పేర్కొన్నారు. వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ అధ్యక్షులు కె.రాజ్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల ఐక్యతే మన బలం అని, అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితేనే శక్తివంతమైన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ అల్లి శ్రవాన్ కుమార్, ఎండీ జాంగిర్, ప్రధాన కార్యదర్శి ఈ.చెంద్రశేఖర్, కె.ఆనంద్ రెడ్డి, బి.శంకర్ ప్రకాష్, బి.నర్సింగ్ రావు, ఏ.అశోక్, సైద్ హాసిం, మోతి రామ్, సి.రాజు, అజయ్ నాథ్, శ్రీనివాస్ యాదవ్, రాములు ముదిరాజ్, నియామత్ అలీ, మొగులయ్య, బాల రాజ్, పాండు, మన్సూర్ అలీ, షేర్ బహదూర్, బి.అశోక్, టీ.రాజు, బి. మహేష్ పాల్గొన్నారు.

ముంబయి కమిషనర్‌గా అశ్వినీ భిడే

విశ్వంభర, ముంబయి: ముంబయి మహా నగరపాలక సంస్థ (బీఎంసీ) కి కొత్త సారథి వచ్చారు. సీనియర్ ఐఏఎస్ అధికారిణి అశ్వినీ భిడే నూతన కమిషనర్‌గా నియమితులయ్యారు. దేశంలోనే అత్యంత సంపన్న కార్పొరేషన్‌గా పేరొందిన బీఎంసీకి తొలి మహిళా సారథిగా ఘనత సాధించారు. అంతేకాదు.. రాష్ట్రంలో ఆయా హోదాల్లో కీలక ప్రాజెక్టులకు నాయకత్వం వహించిన ఆమె, ముంబయి 'మెట్రో విమెన్'గాను పేరొందారు. ప్రస్తుత కమిషనర్ భూషణ్ గగ్రానీ పదవీకాలం నేటితో (మార్చి 31) ముగియడంతో ప్రభుత్వం అశ్వినీ భిడేను నియమించింది. 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అశ్వినీ భిడే.. కొల్హాపుర్‌లో ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. ఆ తర్వాత నాగ్‌పుర్, సింధుదుర్గ్ జిల్లా పరిషత్‌లకు సీఈవోగా పనిచేశారు. రాజ్ భవన్‌లోనూ పలు హోదాల్లో కొనసాగారు. కొన్నేళ్లుగా ముంబయి నగర పాలనలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ముంబయి మెట్రో కార్పొరేషన్ (MMRC) ఎండీగా పనిచేసిన ఆమె.. నగరంలో మెట్రో విస్తరణను వేగవంతం చేశారు. ప్రతిష్ఠాత్మక మెట్రో లైన్3 ప్రాజెక్టును ముందుండి నడిపించారు. ముఖ్యమంత్రి అదనపు ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూనే.. మెట్రో ఎండీగా కొనసాగారు. ముంబయి మెట్రో ఎండీగా మెట్రో లైన్ 3 ప్రాజెక్టులో కీలకంగా వ్యవహరించారు. ఈ సమయంలోనే స్థానికంగా ప్రజాదరణ పొందారు. ముఖ్యంగా కొలాబాసీప్జ్ ప్రాంతాలను కలిపే ప్రాజెక్టుకు.. సొరంగం తవ్వకం మొదలు, భూసేకరణ, పునరావాసం వంటి అంశాల్లో సవాళ్లు ఎదురయ్యాయి. వీటిని అధిగమించి చివరకు ప్రాజెక్టును పట్టాలపైకి తేవడంలో ఎంతో కృషి చేశారు. ఈ క్రమంలోనే ముంబయి మెట్రో విమెన్‌గా ప్రసిద్ధి చెందారు.

రిజర్వేషన్ విధానాన్ని ఎత్తివేయాలి

బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వక్క లంక శ్రీనివాసరావు

విశ్వంభర, ఎల్బీనగర్ : రిజర్వేషన్లను పూర్తిగా ఎత్తివేయాలని కింది జాతి పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అమలు చేస్తున్న రిజర్వేషన్ లను ప్రభుత్వం తొలగించాలని బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వక్క లంక శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల ఎంఆర్పీఎస్ నాయకులు, మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ బ్రాహ్మణులు దేవాలయాల్లో పూజలు చేయవద్దని ఒక సమావేశంలో మాట్లాడడం అది బ్రాహ్మణులను కించపరచడమేనని సమాజం నాగరికత నేర్చుకోక ముందు నుండే బ్రాహ్మణుడి మాటను సమాజం గౌరవించిందని,ఆయన చెప్పిన మంచి రోజునే శుభకార్యాలను చేసుకుంటున్న సమాజం మనది అని అన్నారు . అలాంటి సమాజంలో జీవిస్తున్న మందకృష్ణ మాదిగ బ్రాహ్మణులను కించపరుస్తూ సర్వేజనా సుఖినోభవంతు అంటూ... తమ వృత్తి తాము చేసుకుంటున్న బ్రాహ్మణులు ఆ వృత్తిలో కొనసాగరాదని అనడం తగదని, అందుకే మాకు కడుపు మండి, రక్తం ఉడికి, రిజర్వేషన్లు ఎత్తివేయాలి అనే వ్యాఖ్యలు చేయవలసి వచ్చిందని...తక్షణమే మంద కృష్ణ మాదిగ తన వ్యాఖ్యలను వెనుకకు తీసుకోవాలని, యావత్ బ్రాహ్మణ సమాజానికి క్షమాపణ చెప్పి సమాజంలో తిరగాలని లేకపోతే బ్రాహ్మణ జాతి అతనికి తగిన బుద్ధి చెబుతుందని, హెచ్చరించారు. కులాలను అడ్డుపెట్టుకొని రిజర్వేషన్లు అనుభవిస్తూ సనాతన ధర్మాన్ని కాపాడుతున్న బ్రాహ్మణ కులాలను కించపరచినట్లు మాట్లాడడం క్షమించరాన్ని నేరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు... మంద కృష్ణ మాదిగ నువ్వు పుట్టినప్పుడు నీ జన్మదినోత్సవాన్ని ఏరోజు చేయాలి అని, నీ పెళ్లి ఏ తేదీలో జరపాలని ముహూర్తం చూసి చెప్పినవాడు బ్రాహ్మణుడు కాదా, ఒక్కసారి ఆలోచించుకోవాలని, ఇలాంటి బుద్ధి తక్కువ మాటలు మాట్లాడితే సమాజం నీకు గుణపాఠం చెబుతుందని అన్నారు . ప్రజాసేవలో ఉన్న నీవు ప్రజలలో భాగంగా ఉన్న బ్రాహ్మణుల గురించి మాట్లాడడం నీ మూర్ఖత్వానికి పరాకాష్ట అని ఎద్దేవా చేశారు. ఇకనైనా మందకృష్ణ మాదిగ యావత్ బ్రాహ్మణ జాతికి క్షమాపణ చెప్పే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని తమ ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తం చేస్తామని హెచ్చరించారు.

'మహాలక్ష్మి'ద్వారా పదివేల కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా : ఎమ్మెల్యే బిఎల్ ఆర్

విశ్వంభర, మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణంలోని బస్టాండ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం ద్వారా 290 కోట్ల ఉచిత ప్రయాణాల ద్వారా 10వేల కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శుభాకాంక్షలు కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మహిళా ప్రయాణికులకు, సహకార సంఘం మహిళలను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం అందించడం ద్వారా నేడు మహిళలకు బడికి, గుడికి, హాస్పిటల్ కి ఎక్కడికి వెళ్ళాలి అన్నా ఆర్థిక ఇబ్బంది లేకుండా ధైర్యంగా ప్రయాణం చేస్తున్నారు అని అన్నారు. అదేవిధంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వడ్డీలేని రుణాలు అందించడమే కాక, వారికి పెట్రోల్ బంక్ లు , ఆర్టీసీ బస్సులు అందజేసి వారికి అండగా నిలబడుతుంది అని అన్నారు. మహిళలు అందరూ ప్రజా ప్రభుత్వం తో కలిసి పనిచేస్తూ ఇందిరమ్మ రాజ్యం నిర్మాణంలో భాగస్వామ్యులు అవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ , వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, టౌన్ ప్రెసిడెంట్ నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ జావీద్, ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

సకల దేవతలు గోమాతలోనే

విశ్వంభర, సూర్యాపేట : హిందూ ధర్మంలో సకల దేవతలు గోమాతలోనే కొలువై ఉన్నట్లు పురాణాలు చెబుతున్నాయని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో గల గోశాలలో ఆధ్యాత్మిక సేవకులు, శ్రీ వాసవి సేవాసమితి సభ్యులు ఓరుగంటి సోమన్న 89 వ జన్మదిన సందర్భంగా గోపూజ నిర్వహించి, గోవులకు గో గ్రాసం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓరుగంటి సోమన్న సూర్యాపేట పట్టణంలో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు తన వంతుగా సహాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఓరుగంటి సోమన్నకు శ్రీ వాసవి మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. అనంతరం దేవాలయం ఆవరణలో ఫ్రూట్ కటింగ్ నిర్వహించారు. ఓరుగంటి సోమన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఆధ్యాత్మిక సేవకులు ఓరుగంటి సోమన్న సేవలను కొనియాడారు. అంతకుముందు లయ న్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాణిజ్య భవన్ సెంటర్ వద్ద పేద ప్రజలకు అల్పాహారం పంపిణీ చేశారు. శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గోష్టి భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు పోతుగంటి వెంకటేశ్వర్లు, రాచకొండ శ్రీనివాస్, బెలిదే శ్రీనివాస్, బిక్కు మల్ల కృష్ణ, సోమా ధనుంజయ్, శ్రీరంగం రాము, వెంపటి ప్రభాకర్ పాల్గొన్నారు.